భారత్ సమాచార్.నెట్
BHARATH SAMACHAR DIGITAL

7, అక్టోబర్ 2026, బుధవారం
భారత్ సమాచార్

# కాట్రియాల అభివృద్ధికి నిధులు, వసతులు కల్పించాలని వినతి



భారత్ సమాచార్, మెదక్ జిల్లా: రామాయంపేట మండలం కాట్రియాల గ్రామ అభివృద్ధికి అవసరమైన చర్యలు చేపట్టాలని కోరుతూ గ్రామ సర్పంచ్ కొత్త స్రవంతి జిల్లా అదనపు కలెక్టర్ నగేష్‌కు వినతి పత్రం సమర్పించారు. గ్రామంలోని పలు సమస్యలను పరిష్కరించి ప్రజలకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని ఆమె కోరారు.



లక్ష్మాపూర్ స్టేజి నుంచి దంతపల్లి వరకు బీటీ రోడ్డు నిర్మాణం చేపట్టాలని, గ్రామంలో బస్తీ దవాఖాన ఏర్పాటు చేయాలని సర్పంచ్ విజ్ఞప్తి చేశారు. అలాగే రైతుల సౌకర్యార్థం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయాలని కోరారు.




గ్రామ అభివృద్ధికి అవసరమైన మౌలిక వసతులు కల్పించడంతో పాటు ప్రజలు, రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కొత్త స్రవంతి కోరారు. కాట్రియాల గ్రామ అభివృద్ధికి ప్రభుత్వం నుంచి అవసరమైన సహకారం అందించాలని ఆమె విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కొత్త రాజు పాల్గొన్నారు.

© 2026 Bharath Samachar